సాక్షి
ఏలూరు
ఆదివారం । 11 । జూన్ । 2023



స్వర్ణమయ పథకానికి విరాళం


ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న విమానగోపుర స్వర్ణమయ పథకానికి బీఎస్ఎల్ఎన్ కార్తీక్ (హైదరాబాద్) రూ.లక్ష విరాళంగా అందించారు.



మద్దిలో విశేష పూజలు

జంగారెడ్డిగూడెం రూరల్: గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి క్షేత్రంలో శనివారం పంచామృతాభిషేకాలు, విశేష పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు దర్శించారు.

మామిడి పండ్ల అలంకరణ



పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామ లింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారిని మామిడి పండ్లతో విశేషంగా అలంకరించారు. ప్రత్యేక పూజలు జరిగాయి.

న్యూస్‌రీల్

టీడీపీవి దిగజారుడు రాజకీయాలు



తెల్లం బాలరాజు, ఎమ్మెల్యే

బుట్టాయగూడెం: తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పి దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు విమర్శించారు. దొరమామిడిలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ పాలనలో పోలవరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకున్నారే తప్ప పనులపై చిత్తశుద్ధి చూపించలేదని, నిర్వాసితుల సంక్షేమానికి కృషి చేయలేదన్నారు. దోచుకోవడం, దాచుకోవడం లక్ష్యంగా పనిచేశారన్నారు. ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుంచి జగన్‌మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు, నిర్వాసితుల సమస్యలను రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులు పూర్తి చేసేలా కృషిచేస్తున్నారన్నారు. ప్రాజెక్టు పనులు సక్రమంగా జరుగుతుంటే టీడీపీ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దీనిలో భాగంగానే మాజీ మంత్రులు దేవినేని ఉమ, జవహర్, ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, బడేటి చంటి తదితరులు ప్రాజెక్టు సందర్శనకు బయల్దేరారని విమర్శించారు. నాడు పోలవరం ప్రాజెక్టులో డబ్బులు దండుకున్నది దేవినేని ఉమ కాదా అని ప్రశ్నించారు.

సచివాలయంలో రెండు గంటల్లో రిజిస్ట్రేషన్



దుద్దేపూడి సచివాలయం వద్ద రైతుకు రిజిస్ట్రేషన్ పత్రాలు అందిస్తున్న దృశ్యం

భీమడోలు: మండలంలోని దుద్దేపూడి గ్రామ సచివాలయంలో స్థిరాస్తి రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టి శనివారం రెండు గంటల వ్యవధిలోనే రైతులకు తనఖా రిజిస్ట్రేషన్ పత్రాలు అందించారు. భీమడోలు సంయుక్త రిజిస్ట్రార్ బీఎస్‌పీపీ శ్రీనివాస్ ప్రత్యేక పర్యవేక్షణలో గ్రామ కార్యదర్శి వెజ్జు ధర్మా ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్లు జరిగాయి. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు–భూరక్ష పథకంలో భాగంగా కోడూరుపాడు, దుద్దేపూడిలో పొలాలు, ఇళ్లకు సంబంధించి దస్తావేజు పత్రాలను పుస్తక రూపంలో అందించారు. అలాగే కోడూరుపాడుకు చెందిన ముగ్గురు రైతులు సొసైటీ అప్పు కోసం తనఖా రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోగా ఈ ప్రక్రియను రెండు గంటల్లో పూర్తిచేసి రిజిస్ట్రేషన్ పత్రాలకు వారికి అందించారు.

శిశువు తలపై కత్తిగాటు



శిశువు తలపై గాయం

ఏలూరు టౌన్: ఏలూరు సర్వజన ఆస్పత్రి ఎంసీహెచ్ బ్లాక్‌లో ఒక గర్భిణికి ఆపరేషన్ చేసిన వైద్యుల నిర్లక్ష్యం కారణంగా శిశువు తలపై కత్తిగాటు పడిందని తండ్రి ఆరోపిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి.. జంగారెడ్డిగూడేనికి చెందిన ఎం.పవన్‌కుమార్ భార్య దుర్గాంజలి ప్రసవం నిమిత్తం ఈనెల 9న ఆస్పత్రికి వచ్చారు. ఆమెకు ఉమ్మనీరు తక్కువగా ఉండడంతో సాధారణ ప్రసవం కష్టమని భావించిన వైద్యులు శస్త్రచికిత్స చేయగా తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారు. అయితే శిశువు తలపై చిన్న కత్తిగాటును గుర్తించిన తండ్రి సిబ్బందికి తెలియజేశారు. దీనిపై జీజీహెచ్ సూపరింటెండెంట్ కేవీవీ విజయకుమార్ వైద్యులను ఆరా తీశారు. ఆపరేషన్ చేసి శిశువును బయటకు తీయటం కష్టంగా మారిందని, ఇదే సమయంలో చిన్న గాటు పడిన మాట వాస్తవమేనని వారు తెలిపారు. ప్రసూతి, ఆపరేషన్ల సమయంలో ఒక్కోసారి పొరబాటున జరుగుతుంటాయని, ప్రస్తుతం శిశువు ఆరోగ్యం బాగుందని చెప్పారు. చిన్నారి తలకు కట్టు కట్టారని, ఆందోళన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు.

ఉద్యోగుల సంబరాలు

మెరిసిన పద్దు

- ప్రభుత్వ సానుకూల నిర్ణయాలపై అంతటా హర్షం
- ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం
- ఉమ్మడి జిల్లాలో 980 మంది కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ
- ముఖ్యమంత్రి, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్న ఉద్యోగులు



ఏలూరులో ఎమ్మెల్యే ఆళ్ల నానిని కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు (ఫైల్)

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. ఆచరణ సాధ్యమయ్యేలా ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరిస్తామని తీపికబురు అందించింది. అలాగే రాష్ట్రంలోని కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరిస్తామని ప్రకటించడంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో సుమారు 980 మంది ఉద్యోగులకు మేలు జరుగనుంది. ఉద్యోగ సంఘాల డిమాండ్లన్నీ ప్రభుత్వం పరిష్కరించడంతో ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో సంబరాలు జరుగుతున్నాయి. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నేరుగా ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలపడంతో పాటు ఆయన చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేస్తున్నారు. ప్రజా సంకల్ప పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు సీఎం జగన్ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు నిర్ణయం తీసుకున్నారు. దీంతో జిల్లాలో వైద్య, విద్య తదితర శాఖల్లో ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న సుమారు 980 మంది పర్మినెంట్ ఉద్యోగులు కానున్నారు. దీంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా కాంట్రాక్ట్ ఉద్యోగులు సంబరాలు జరుపుకుంటున్నారు. ఏలూరు, భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు తదితర ప్రాంతాల్లో సీఎం జగన్ చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేయడంతో పాటు స్థానికంగా ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు



ఉద్యోగులకు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయి. 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడం, డీఏలు విడుదల చేయడం ఇలా పలు విషయాలపై సీఎం జగన్ నిర్ణయాలు తీసుకున్నారు. హామీ మేరకు కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడంతో వారి కల నెరవేరింది. ఇలా ప్రతి ఒక్క విషయంలోనూ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది.

– చోడగిరి శ్రీనివాస్, జిల్లా ఎన్‌జీఓ అధ్యక్షుడు

33 ఏళ్ల కల సాకారం

33 ఏళ్లుగా వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులు 010 పద్దు విధానం కోసం ఎదురుచూస్తున్నారు. ఎన్ని పోరాటాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా జీతాలు పొందే ఉద్యోగులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వీరికి 010 పద్దు ద్వారా ద్వారా ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి జీతం అందిస్తామనడంతో జిల్లాలో సుమారు 1,000 మంది వైద్యవిధాన పరిషత్ ఉద్యోగులకు మేలు జరిగింది.

సీపీఎస్ రద్దుతో.. జిల్లాలో 23 వేల మంది ఉద్యోగులు సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించడంతో ఉద్యోగులు ఆనందిస్తున్నారు. గతంలో పీఆర్‌సీ కమిటీలు వేయించడానికి ఉద్యమాలు చేసిన ఉద్యోగ సంఘాలు ఇప్పుడు అడగకుండానే ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు



సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు, చిత్రంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: హామీలు నెరవేర్చడంలో సీఎం జగన్ వెనుకడుగు వేసే ప్రసక్తి లేదని దానిలో భాగంగానే కాంట్రాక్ట్ ఉద్యోగులు, మెడికల్ హెల్త్ అసిస్టెంట్లను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నారని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద శనివారం కాంట్రాక్ట్ ఉద్యోగులు, మెడికల్ హెల్త్ అసిస్టెంట్లు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి కాంట్రాక్టు ఉద్యోగులుగా పనిచేస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపేలా సీఎం జగన్ నిర్ణయం తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 10 వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయనున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల, ఉద్యోగుల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. యాళ్ల మోహన్, తాతా రావు, సాయిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన సేవలందించాలి



వైద్యులతో మాట్లాడుతున్న డీసీహెచ్ఎస్ మోహన్

చింతలపూడి: ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలందించేలా సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) ఏవీఆర్ మోహన్ అన్నారు. చింతలపూడి ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిని శనివారం ఆయన సందర్శించి రోగులకు అందిస్తున్న సేవలు, సౌకర్యాలను పరిశీలించారు. ఇటీవల తరచూ విద్యుత్ సరఫరాలో వస్తున్న అంతరాయంపై ఆస్పత్రి సూపరింటెండెంట్ రసూల్‌ను, వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. జనరేటర్‌పై ఆరా తీశారు. రోగులు ఇబ్బంది పడితే సహించేది లేదని హెచ్చరించారు. శుక్రవారం ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా నిలిచి రోగులు ఇబ్బంది పడిన విషయంపై విచారణ జరిపి నివేదికను కలెక్టర్‌కు అందిస్తామన్నారు. ఆస్పత్రిలో ఫ్యూజులు పోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని, అలాగే జనరేటర్ మరమ్మతులకు గురైందని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ఆస్పత్రులకు విద్యుత్ కోత విధించవద్దని ముఖ్యమంత్రి పలుమార్లు ఆదేశిస్తున్నారని, అలాగే అత్యవసర పరిస్థితుల్లో జనరేటర్ వినియోగానికి నిధుల కొరత లేదని ఏవీఆర్ మోహన్ అన్నారు. ట్రాన్స్‌కో ఎస్ఈ సాల్మన్‌రాజు, డీఈ అంబేద్కర్, డిప్యూటీ తహసీల్దార్ ఎస్‌కే షకీలా తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కథాంశంగా 'అనన్య'



చిత్ర షూటింగ్‌లో పాల్గొన్న నటుడు సుమన్

జంగారెడ్డిగూడెం: హర్రర్, ప్రేమ నేపథ్యంలో కుటుంబ కథాంశంగా అనన్య చిత్రం నిర్మిస్తున్నట్టు దర్శకుడు ప్రసాదరాజు తెలిపారు. శనివారం జంగారెడ్డిగూడెంలో సీనియర్ నటుడు సుమన్‌తో పలు సన్నివేశాలు చిత్రీకరించారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ ఆగస్టులో చిత్ర విడుదలకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 25 రోజులుగా జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లో పలు సన్నివేశాలు చిత్రీకరించామన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన

వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ మిథున్‌రెడ్డి



వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, చిత్రంలో మండలి చైర్మన్ మోషేన్‌రాజు, డిప్యూటీ సీఎం కొట్టు, చీఫ్ విప్ ముదునూరి, ఎంపీ బోస్, జిల్లా అధ్యక్షుడు శ్రీరంగనాథరాజు, ఎమ్మెల్యే గ్రంధి, ఎమ్మెల్సీ కవురు, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

ఉండి: ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారని వైఎస్సార్ సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎన్నార్పీ అగ్రహారం గృహనిర్మాణ శాఖ కార్యాలయం పక్కన వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయ నిర్మాణానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ముఖ్య అతిథులుగా వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్లు మిథున్‌రెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ, ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, ఎమ్మెల్యేలు గ్రంధి శ్రీనివాస్, పుప్పాల వాసుబాబు, ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు తదితరులు హాజరయ్యారు. కార్యాలయానికి భూమి పూజ అనంతరం శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎంపీ మిథున్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ పాలనకు ప్రజలంతా జేజేలు పలుకుతున్నారన్నారు. రాష్ట్ర ఆవిర్భావం నుంచి ప్రజల కోసం ఇంతలా తపించిన నాయకుడు ఎవరూ లేరని కొనియాడుతున్నారన్నారు. సచి వాలయ వ్యవస్థతో సుపరిపాలన అందుతోందని, లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. ప్రజలకు మంచి చేయాలి అనే ఉద్దేశంతోనే వైఎస్సార్‌సీపీ శ్రేణులు పనిచేస్తున్నారన్నారు. దీంతో ప్రజల ముంగిటకు ధైర్యంతో వెళ్లగలుగుతున్నామన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు సమాజంలో గౌరవం పెరిగిందని, అవినీతికి తావులేకుండా సీఎం జగన్ ఆదర్శ పాలన అందిస్తున్నారన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతానికి పైగా నెరవేర్చామన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు ప్రజల ఆశీస్సులు మెండుగా ఉంటాయని, ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సర్పంచ్ సూరవరపు కనకదుర్గ, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద్‌ప్రకాష్, ఈబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, గూడూరు ఉమాబాల, గాదిరాజు సుబ్బరాజు, రాష్ట్ర డైరెక్టర్లు మంతెన యోగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పశు పరిహారం కింద రూ.6.61 కోట్లు

ఏలూరు (టూటౌన్): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో పశు నష్టపరిహార పథకం కింద ప్రభుత్వం రూ.6.61 కోట్ల నిధులు విడుదల చేసినట్లు పశు సంవర్ధక శాఖ జేడీ జి.నెహ్రూబాబు తెలిపారు. 2,295 పశువులకు సంబంధించి రైతులకు పరిహారం అందిస్తామన్నారు. మేలు జాతి పశువుకు రూ.30 వేలు, దేశావాళీ పశువుకు రూ.15 వేల చొప్పున రైతుల ఖాతాలకు జమ చేస్తామన్నారు.

ఏలూరులో యువకుడి కిడ్నాప్

ఏలూరు టౌన్: ఏలూరు త్రీటౌన్ పరిధిలో ఒక యువకుడిని కిడ్నాప్ చేశారని బాధితులు ఫిర్యాదు చేశారు. ఏలూరు త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు లంబాడీపేటకు చెందిన అజుముల్లా శ్యామ్ (20) కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 9న మధ్యాహ్నం శ్యామ్ పనికి వెళ్లి వట్లూరులోని ఎస్‌బీఐ ఏటీఎం వద్ద డబ్బులు డ్రా చేస్తుండగా ఆకస్మికంగా నలుగురు యువకులు ఆటోలో వచ్చి అతడిని కొట్టి ఆటోలో ఎక్కించుకుని వెళ్లారు. అతనితోపాటు పనిచేసే వ్యక్తి శ్యామ్ సోదరి నల్లా రోజాకు విషయం తెలియజేశాడు. దీంతో ఆమె ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆస్పత్రికి వెళ్లి తిరిగి వస్తుండగా..

భార్యాభర్తల దుర్మరణం

దెందులూరు: జాతీయ రహదారిపై దెందులూరు మండలం కొమిరేపల్లి వద్ద ద్విచక్రవాహనాన్ని బొలేరో వాహనం ఢీకొన్న ప్రమాదంలో కాలి రత్నకుమారి (50) అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా భర్త ప్రభాకరరావు (జార్జి) (60) చికిత్స పొందుతూ మృతిచెందాడు. వివరాలిలా ఉన్నాయి.. కొమిరేపల్లికి చెందిన రత్నకుమారి భర్త జార్జితో కలిసి శనివారం ద్విచక్ర వాహనంపై గుండుగొలనులో ఆస్పత్రికి వెళ్లి తిరిగి వస్తుండగా ఏలూరు నుంచి భీమడోలు వైపు వెళుతున్న బొలేరో ఢీకొట్టింది. దీంతో రత్నకుమారి అక్కడికక్కడే మృతిచెందగా జార్జికి తీవ్రగాయాలయ్యాయి. అతడిని ఏలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుల కుటుంబ సభ్యులను దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి పరామర్శించారు.

డి.జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., ప.గో.జిల్లా, ఏలూరు, బజార్ బ్రాంచ్ తాడేపల్లిగూడెం, తణుకు రోడ్ – 534102 తాడేపల్లిగూడెం.

బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, తాడేపల్లిగూడెం గ్రామములో గల డి.సి.సి. బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు నందు ఈ దిగువ తెలిపిన బకాయి బాకీదారులు సదరు బ్యాంకులోను లోను తీసుకుని తిరిగి చెల్లించకపోవుట వలన మీరు బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులను ఈ దిగువ తెలిపిన తేదీలలో డిప్యూటీ రిజిస్ట్రార్/ ఆఫీసర్ ఆన్ స్పెషల్‌డ్యూటీ, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు వారి ఉత్తర్వుల ప్రకారం ది.14.06.2023వ తేది బుధవారం, ది.15.06.2023వ తేది గురువారం ది.16.06.2023వ తేది శుక్రవారం, ది.17.06.2023వ తేది శనివారం మరియు ది. 20.06.2023వ తేది మంగళవారం రోజున జిల్లా సహకార కేంద్ర బ్యాంకు, ఏలూరు మేనేజర్ డిసిసి బ్యాంకు/సేల్ ఆఫీసర్ వారిచే డిసిసి బ్యాంకు బ్రాంచి తాడేపల్లిగూడెం బజారు ఆఫీసు భవనము నందు ఈ దిగువ తేదీలలో బహిరంగముగా వేలము వేయబడును. కావున ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చును.

వ.నెం.	ఐ.పి.నెం.	బకాయి బాకీదారుని పేరు	ఆస్తి ఉన్న గ్రామం	సర్వే నెం.	విస్తీర్ణం చ.గజాలు	సరిహద్దులు	చెల్లించవలసిన మొత్తం	వేలంవేయు తేది సమయము, స్థలం
1.	200/21-22	లోయ గంగా భవాని భర్త: హనుమంతరావు	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.25 in R.S.No.64/2A	146.35 Sq.Yds	కలవు	రూ.4,88,102/-(-) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
2.	165/22-23	పీతమళ్ళ సూర్యకుమారి భర్త: సుబ్బారావు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No. 850/3B	145 Sq.Yds	కలవు	రూ.3,15,087/-(-) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
3.	57/22-23 58/22-23 350/19-20	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	R.S.No.64/2A Plot No.1 &2	251.75 Sq.Yds	కలవు	రూ.11,72,395/-(-) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
4.	64/22-23	దెందులూరి శ్రీదేవి తండ్రి: శ్రీనివాస్	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.15A in R.S.No.64/2A	126.55 Sq.Yds	కలవు	రూ.3,96,553/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
5.	14/22-23 13/22-23 12/22-23 11/22-23 10/22-23	దెందులూరి లక్ష్మి భర్త: శ్రీనివాస్ మరియు దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	R.S.No.64/2A Plot No.6 Plot No.28 Plot No.11 Plot No.3 Plot No.10	135.00 145.75 121.00 135.00 135.00 671.75Sq.Yd	కలవు	రూ.19,81,214/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023, మ.12.30ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
6.	3/22-23 151/22-23 2/22-23	దొంగల శ్రీలక్ష్మి భర్త: వి.వి.బ్రహ్మ సిద్ధేశ్వరరావు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	R.C.C. Building in R.S.No. 850/5B	242.00 Sq.Yds	కలవు	రూ.9,99,898/-(-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
7.	55/22-23 56/22-23	మాదాబత్తుల రోహిణి భర్త ప్రసాద్ బాబు మాదాబత్తుల ప్రసాద్ బాబు తండ్రి: సత్యనారాయణ	కస్బా పెంటపాడు పెంటపాడు మండలం	Tailed House in R.S.No.52 with D.No. 2-174	581.8 Sq.Yds	కలవు	రూ.8,64,896/-(-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
8.	161/22-23 162/22-23 160/22-23	అడారి నాగులు తండ్రి: అప్పలనాయుడు	ప్రత్తిపాడు గ్రామం పెంటపాడు మండలం	Residential Site in R.S.No 261/3&261/2	387.20 Sq.Yds	కలవు	రూ.10,28,062/-(-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
9.	155/22-23 154/22-23	పంటిపాటి వెంకటేశ్వర రావు తండ్రి: రామారావు	ఉండ్రాజవరం గ్రామం, ఉండ్రాజవరం మండలం	ACC Roofed House In R.S.No.267	150 Sq.Yds	కలవు	రూ.8,94,016/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
10.	148/22-23 149/22-23	జగన్నాధ భూలక్ష్మి భర్త: సూర్యారావు	యర్రమిల్లిపాడు గ్రామం, ఉంగుటూరు మండలం	RCC Roofed Building in R.S.No.148/7B	242 Sq.Yds	కలవు	రూ.8,80,087/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.14.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
11.	150/22-23	యలగంటి కృష్ణ తండ్రి: వెంకటేశ్వరరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.58/2C	145.50 Sq.Yds	కలవు	రూ.1,93,799/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.14.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
12.	167/22-23	కూనపాముల రవిబాబు తండ్రి: వెంకయ్య	గణపాడు గ్రామం ఉంగుటూరు మండలం	RCC Building in R.S.No.42/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,94,327/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.14.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
13.	168/22-23	ఆది దుర్గాదేవి భర్త: లక్ష్మీనారాయణ	ఆవపాడు గ్రామం నల్లజర్ల మండలం	223/2	145.20 Sq.Yds	కలవు	రూ.3,00,781/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
14.	146/22-23	లాయి బాపిరాజు తండ్రి: దానయ్య	యర్రమిల్లిపాడు గ్రామం ఉంగుటూరు మండలం	151/1C	157.50 Sq.Yds	కలవు	రూ.3,48,232/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
15.	200/21-22	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: ఆంజనేయశాస్త్రి	14వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	RCC Building in D.No.4-147-3	27.25 Sq.Yds	కలవు	రూ.2,10,771/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
16.	16/22-23	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: అంజనేయశాస్త్రి	కడియద్ద గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Residential Plot in R.S.No.285/3	173 Sq.Yds	కలవు	రూ.4,32,888/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
17.	199/21-22	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: అంజనేయశాస్త్రి	కడియద్ద గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Open Plot No.26 in R.S.No.226	114 Sq.Yds	కలవు	రూ.3,98,392/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
18.	204/21-22	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: అంజనేయశాస్త్రి	10వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	Tatched & House in D.No.5-2-36	68 Sq.Yds	కలవు	రూ.4,73,228/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
19.	65/21-22	బొర్రా సత్యవతి భర్త: రాంబాబు	6వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	Open site D.No.4-68-243 with Assessment No.7795	90 Sq.Yds	కలవు	రూ.4,10,984/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
20.	73/21-22	భూసారపు ఈశ్వరరావు తండ్రి: సుబ్బారావు	10వ వార్డు, తాడేపల్లిగూడెం తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ	Tatched & House in D.No.5-2-36	68 Sq.Yds	కలవు	రూ.4,01,745/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
21.	85/21-22	ఛాడిగడప గంగరాజు తండ్రి: వెంకటరావు	చినమల్లిపల్లి గ్రామం ఉంగుటూరు మండలం	RCC Residential Building in D.No.8-102	242 Sq.Yds	కలవు	రూ.1,98,008/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
22.	187/21-22	తొంటా ధనలక్ష్మి భర్త: శ్రీనివాస్	అన్నవరపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No. 323-3B	145 Sq.Yds	కలవు	రూ.4,48,087/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
23.	78/21-22 88/21-22	పీతల లక్ష్మి పార్వతి భర్త: ప్రభాకరరావు	వేల్పూరు గ్రామం తణుకు మండలం	Madras Terrace Roof 1st & 2nd Floor Building in R.S.No.161/1 with D.No.2-4-6	186 Sq.Yds	కలవు	రూ.6,78,554/-(+) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.15.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
24.	53/21-22 47/21-22	మాదాసు నరసింహమూర్తి తండ్రి: సీతారాములు	తాడేపల్లిగూడెం గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Open Residential Plot in R.S.No.382/3	150 Sq.Yds	కలవు	రూ.8,64,465/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
25.	197/21-22	దెందులూరి లక్ష్మి భర్త: శ్రీనివాస్	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.16A in R.S.No.64/2A	143.34 Sq.Yds	కలవు	రూ.4,62,298/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.15.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
26.	48/21-22 49/21-22	గాజుల రవికుమార్ తండ్రి: అప్పారావు	సంగాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	Open Residential Land in R.S.No.46/2	201 Sq.Yds	కలవు	రూ.7,89,872/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
27.	285/19-20	మాసెల్లి ఏసుబాబు తండ్రి: రామారావు	ఐ.పంగిడి గ్రామం కొవ్వూరు మండలం	RCC Building in R.S.No.40/2	100 Sq.Yds	కలవు	రూ.2,76,538/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
28.	60/22-23	సకిలాల కిరణ్ కుమార్ తండ్రి: వెంకట రామయ్య	చిన్నాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	Open Plot in R.S.No.197/3	242 Sq.Yds	కలవు	రూ.1,04,862/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
29.	61/22-23 62/22-23	దెందులూరి శ్రీనివాస్ తండ్రి: అంజనేయశాస్త్రి	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.30 in R.S.No.64/2A	199 Sq.Yds	కలవు	రూ.8,08,066/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
30.	238/19-20 218/19-20	మారిశెట్టి వెంకటలక్ష్మి భర్త: రాంబాబు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.24 in R.S.No.31/3	205.33 Sq.Yds	కలవు	రూ.9,48,882/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
31.	286/19-20	దెందులూరి లక్ష్మి భర్త: శ్రీనివాస్	ప్రకాశరావుపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Open Plot in R.S.No.61/1	140 Sq.Yds	కలవు	రూ.4,97,341/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
32.	47/22-23 48/22-23	దోవా సునీత భర్త: సాయికృష్ణ	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.850/5B with D.No.6-9	193.60 Sq.Yds	కలవు	రూ.8,57,847/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
33.	51/22-23 290/19-20	ఈడే కోటేశ్వరి భర్త: శ్రీహరి	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	Tailed House in R.S.No.850/5B with D.No.6-9	193.60 Sq.Yds	కలవు	రూ.8,89,523/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
34.	49/22-23 01/22-23	కోట కొండలరావు తండ్రి: గాంధి	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.547/2, with D.No.1-56A	150 6/9 Sq.Yds	కలవు	రూ.6,48,729/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
35.	66/22-23 67/22-23 68/22-23 69/22-23	కోడి వరలక్ష్మి భర్త: శ్రీనివాస్	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.54 in R.S.No 31/3	222.73 Sq.Yds	కలవు	రూ.17,89,968/- (-) తదుపరి వడ్డీ (-) ఇతర ఖర్చులు	ది.16.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
36.	75/22-23 76/22-23	మండాల విజయలక్ష్మి భర్త: అప్పారావు	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	Tailed House in R.S.No.850/5B in D.No.5-100	145.20 Sq.Yds	కలవు	రూ.7,07,386/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
37.	8/22-23 15/22-23	బొర్రా జయలక్ష్మి భర్త: సతీష్	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.850/5B with D.No.4-182	193.60 Sq.Yds	కలవు	రూ.8,24,518/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
38.	26/22-23 27/22-23	ఆరేపల్లి సుబ్బారావు తండ్రి: వీరాస్వామి	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	850/5B	290.40 Sq.Yds	కలవు	రూ.8,38,732/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.16.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
39.	24/22-23 25/22-23	తానేం తులసి భర్త: ఏసుబాబు	గంటావారిగూడెం గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.850/1 with D.No.1-157	193.60 Sq.Yds	కలవు	రూ.8,83,383/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
40.	45/22-23 46/22-23	ఎలిసేం సూర్యచంద్రరావు తండ్రి: ప్రకాశం	సంగాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	RCC Building in R.S.No.55/1, with D.No.2-42	242 Sq.Yds	కలవు	రూ.7,86,510/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
41.	50/22-23	ముక్కు సత్యనారాయణ తండ్రి: భీమన్న	21వ వార్డు తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, ల్యాండ్ మార్క్: కన్యకా పరమేశ్వరి దేవి గుడి వద్ద తాడేపల్లిగూడెం -534102	Cellar Shop in R.S.No.220/2 with D.No.12/5/7/4	45 Sq.Yds	కలవు	రూ.7,92,819/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.17.06.2023, ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
42.	18/22-23 19/22-23 17/22-23	పల్లంట్ల గోపి తండ్రి: వెంకన్న	సంగాయగూడెం గ్రామం దేవరపల్లి మండలం	RCC Building in R.S.No.55/1, with D.No.1-43A	242 Sq.Yds	కలవు	రూ.11,28,944/-(+) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
43.	91/21-22 92/21-22 95/21-22 90/21-22	తమడ శకుంతల దేవి భర్త: దుర్గా బాలాజీ	కొమ్ముగూడెం గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Residential Plot No. 41,42,43, in R.S.No.144	437 Sq.Yds	కలవు	రూ.20,36,489/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
44.	77/21-22	యలగాని దుర్గ భర్త: సత్యనారాయణ	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	Open Site in R.S.No.51/3	387 Sq.Yds	కలవు	రూ.7,21,639/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
45.	234/19-20 217/19-20 228/19-20 237/19-20 235/19-20 218/19-20 236/19-20	కీర్తి మరిడేశ్వరరావు తండ్రి: లక్ష్మణరావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No. 25&26 in R.S.No.31/3	227.33 Sq.Yds	కలవు	రూ.27,73,788/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.01.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
46.	230/19-20 216/19-20 229/19-20	గొట్టుముక్కల సూరప రాజు, తండ్రి: మార్కండేయరాజు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.60 in R.S.No.31/3	220 Sq.Yds	కలవు	రూ.14,84,438/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
47.	291/19-20	కొండేటి నాగమణి భర్త: రాజేష్	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	850/5B	242 Sq.Yds	కలవు	రూ.8,49,970/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
48.	311/19-20 312/19-20	రాతిని సురేష్ తండ్రి: బాలకృష్ణ	దూబచర్ల గ్రామం నల్లజర్ల మండలం	850/5B	290.40 Sq.Yds	కలవు	రూ.7,90,025/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
49.	221/19-20 230/19-20 233/19-20	కలింగపట్నం పి.డి.ప్రసన్న కుమార్, తండ్రి: శ్రీనివాస్	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.52 in R.S.No.31/3	258.69 Sq.Yds	కలవు	రూ.12,87,945/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
50.	231/19-20 239/19-20	నవ్వుడు కళ్యాణ్ తండ్రి: వెంకటరావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.30 in R.S.No.31/3	183.33 Sq.Yds	కలవు	రూ.8,81,884/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.17.06.2023 సా.04.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
51.	307/19-20 331/19-20 332/19-20 333/19-20 335/19-20 336/19-20 287/19-20 334/19-20	వీరా దానమ్మ భర్త: చంద్రరావు	కుంచనపల్లి గ్రామం తాడేపల్లిగూడెం మండలం	Tailed House in R.S.No. 350/1	193 Sq.Yds	కలవు	రూ.33,33,892/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.17.06.2023 సా.05.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
52.	222/19-20 223/19-20 224/19-20 225/19-20 226/19-20	గంధం దనదుర్గ భర్త: రాము	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Plot No.16 in R.S.No.31/3	280 Sq.Yds	కలవు	రూ.27,73,403/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.20.06.2023 ఉ.10.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
53.	352/19-20 324/19-20 354/19-20 351/19-20 353/19-20 325/19-20	మండాల సత్యనారాయణ తండ్రి: వెంకటేశ్వరరావు	కస్బా పెంటపాడు గ్రామం పెంటపాడు మండలం	53/5	343 Sq.Yds	కలవు	రూ.27,47,339/- (-) తదుపరి వడ్డీ (+) ఇతర ఖర్చులు	ది.20.06.2023 ఉ.11.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
54.	36/22-23	తారోలు దనదుర్గ భర్త: వెంకటేశ్వరరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	RCC Building in R.S.No.447/2, with D.No.2-143	74 Sq.Yds	కలవు	రూ.3,22,081/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.20.06.2023 ఉ.11.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
55.	42/22-23 41/22-23 43/22-23	కోమ లక్ష్మి భర్త: కొండలరావు	అనంతపల్లి గ్రామం నల్లజర్ల మండలం	R.S.No.736 R.S.No.737/1	Ac.0.50 Ac.0.67 Ac.1.17cts	కలవు	రూ.10,41,598/-(+) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.12.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
56.	51/22-23 53/22-23	ఆకుల వీర భద్రరావు తండ్రి: సత్యనారాయణ	అప్పారావు పేట గ్రామం తాడేపల్లిగూడెం మండలం	R.C.C. Building in R.S.No. 242/6A in D.No.1-117	121 Sq.Yds	కలవు	రూ.4,28,490/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.12.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
57.	443/22-23 442/22-23	మదాసు ధనలక్ష్మి భర్త: నరసింహమూర్తి	కొండ్రుప్రోలు గ్రామం తాడేపల్లిగూడెం మండలం	A.C.C. Roofed Shed in R.S.No.362/3	150 Sq.Yds	కలవు	రూ.5,97,884/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.01.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
58.	389/19-20	తొంటా వీరలక్ష్మి భర్త: నాగేశ్వరరావు	అన్నవరపాలెం గ్రామం నల్లజర్ల మండలం	Tailed House in R.S.No.387, with D.No.13-103	194 Sq.Yds	కలవు	రూ.4,88,789/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.02.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
59	509/22-23	చింతాడ సుందరరావు తండ్రి: శ్రీనివాసరావు	పెంటపాడు గ్రామం పెంటపాడు మండలం	R.C.C. Building in R.S.No. 47/12,with Door No.12-25/2&12-52/3	676.80 Sq.Yds	కలవు	రూ.3,10,082/-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.03.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
60.	343/19-20 344/19-20 345/19-20	చాంద్రగిరుల శ్రీ కుమార స్వామి తండ్రి: మల్లికార్జున రావు	రాళ్ళకుంట గ్రామం ద్వారకాతిరుమల మండలం	Open Plot No.21 in R.S.No.15 /4B, 15/4C	120 Sq.Yds	కలవు	రూ.11,18,141-(-) తదుపరి వడ్డీ (-)ఇతర ఖర్చులు	ది.20.06.2023 మ.03.30 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు
61.	303/19-20 304/19-20	కడలి సుభద్ర భర్త: సత్యనారాయణ	ప్రకాశరావు పాలెం గ్రామం నల్లజర్ల మండలం	R.S.No 240/3	242 Sq.Yds	కలవు	రూ.8,75,912/-(+) తదుపరి వడ్డీ (+)ఇతర ఖర్చులు	ది.20.06.2023 సా.04.00 ని.లకు, తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్ నందు

ముఖ్య షరతులు: 1) వేలములో పాల్గొనదలచినవారు వేలమువేయు అధికారి వద్ద రూ.10,000/- లు ధరావత్తు ముందుగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. 2) వేలము పాట అయిన వెంటనే హెచ్చు పాటదారుకు వేలము ఖరారు చేయబడును.సదరు సొమ్ములో 15% పాట పూర్తి అయిన వెంటనే చెల్లించవలెను. 3) మిగిలిన సొమ్ము వేలము జరిగిన తేది నుండి 15 రోజులలో పూర్తి గా చెల్లించవలెను. 4) సి.డి.ఆర్. / ఓ.యస్.డి. డి.సి.సి. బ్యాంకు, ఏలూరు వారి నుండి క్రయ దస్తావేజులు సొంత ఖర్చులపై రిజిష్టరు చేయించుకొనవలెను. 5) వేలము పాట ఏకారణము చూపకనే రద్దు పరచుటకు గాని, వాయిదా వేయుటకు గాని సేల్ ఆఫీసర్ వారికి సర్వహక్కులు కలవు. 6) వేలమునకు సంబంధించిన వివరములు సేల్ ఆఫీసర్ ద్వారా గాని మేనేజర్ తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్, డి.సి.సి. బ్యాంకు వారి ద్వారా గాని తెలుసుకొనవచ్చును. 7) పాటదారులు ఎవరు హాజరుకాని యెడల సదరు వేలం వేయు ఆస్తులు బ్యాంకుకు దఖలు చేయబడును. 8) బాకీ దారులు తనఖా పెట్టబడిన పై స్థిరాస్తిపై సంఘమునకు కాని మరేయితర బకాయిలున్నమా కానీ సదరు బకాయి పాట సొమ్ము నుండి వసూలు చేయబడును.

సం/- నరెడ్డి శ్రీనివాస్
సేల్ ఆఫీసర్./బ్రాంచ్ మేనేజర్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి.ఏలూరు
తాడేపల్లిగూడెం బజార్ బ్రాంచ్, సెల్: 9704878827

దేవుడితోనే పరాచకాలా..

చంద్రబాబుపై నిప్పులు చెరిగిన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ



మాట్లాడుతున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్ : దేవుడితోనే పరాచకాలా.. దేవుడు క్షమించడు.. అథః పాతాళానికి తొక్కేస్తాడు.. నువ్వు కళ్లున్న కబోదివి.. అంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ చంద్రబాబు నాయుడుపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర మంత్రులనుద్దేశించి ప్రతిపక్ష నేత చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా విరుచుకుపడ్డారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం క్యాంపు కార్యాలయంలో మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఎప్పుడూ జరగని రీతిలో ఎనిమిది ఆగమాలను సంకలనం చేసి అద్భుతమైన రీతిలో విజయవాడలో ఆరు రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం దేవదాయ శాఖ ఆధ్వర్యంలో మహా యజ్ఞం నిర్వహిస్తే దానిని ఉద్దేశించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను దేవుడు కూడా క్షమించడని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిని కేసుల నుంచి తప్పించడానికి యజ్ఞం చేశారని చంద్రబాబు మాట్లాడడం అతని దిగజారుడుతనానికి పరాకాష్ట అని మంత్రి మండిపడ్డారు. ముఖ్యమంత్రి కాళ్లకు చెప్పులు వేసుకుని వచ్చారని చెబుతున్న చంద్రబాబు కళ్లున్న కబోది అని మంత్రి కొట్టు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనకు వెళ్లినప్పుడల్లా చంద్రబాబు వక్రీకరిస్తూ మాట్లాడేవారని, అయితే ముఖ్యమంత్రి జగన్ కృషికి భగవంతుడి ఆశీస్సులు తోడై యజ్ఞ ఫలితంగా రాష్ట్రానికి కేంద్రం నుంచి నిధులు వరదలా వస్తున్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ కృషితో రూ.12 వేల కోట్ల ఆర్థిక లోటు నిమిత్తం నిధులు విడుదలయ్యాయని మంత్రి చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సవరించిన అంచనాలు రూ.12,980 కోట్లకు కేంద్రం ఆమోదం లభించిందని వివరించారు. వీటితో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కూడా మన రుణ పరిమితిని పెంచిందన్నారు. ఇదంతా ముఖ్యమంత్రి జగన్ కృషికి భగవంతుడి ఆశీస్సులు తోడై యజ్ఞ ఫలితంగా జరుగుతున్నట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి జగన్ ఆలయాలను పునర్నిర్మిస్తున్నారని, కొత్త ఆలయాలు కడుతున్నారని, విగ్రహాలు పెట్టించి రథాలు చేయిస్తున్నారని వివరించారు. దేవుడి లాంటి ముఖ్యమంత్రి జగన్ పాలనను పార్టీలకతీతంగా అందరూ మెచ్చుకుంటున్నారని మంత్రి కొట్టు గుర్తుచేశారు. ఇంటింటికీ వెళుతుంటే సీఎం జగన్‌ను కొనియాడుతున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక ధార్మిక పరిషత్తు వేశామని, ఆగమ సలహా మండలిని నియమించామని, సనాతన సంప్రదాయ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. భగవంతుడి ఆశీస్సులతో మళ్లీ తామే గెలుస్తామని, జన రంజక పాలన అందిస్తామని మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

భీమడోలు: కుటుంబ కలహాల నేపథ్యంలో రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలిలా ఉన్నాయి. నల్లజర్ల మండలం పోతినీడిపాలెంకు చెందిన పెదపూడి సత్యనారాయణ (33) స్వగ్రామం భీమడోలు. తండ్రి చనిపోగా, సోదరి చాటపర్రులో ఉటోంది. కొన్నేళ్లుగా పోతినీడిపాలెంలో తన మేనమామ ఇంట్లో ఉంటూ అతని కుమార్తెను వివాహం చేసుకున్నాడు. ఇతను సన్నాయి బ్యాండులో పనిచేస్తున్నాడు. ఇటీవల కొన్నాళ్లుగా కుటుంబ కలహాల వల్ల మనోవేదన చెందుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం కోడూరుపాడు వద్ద రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తాడేపల్లిగూడెం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

14 టన్నుల రేషన్ బియ్యం స్వాధీనం

కొయ్యలగూడెం: అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు శనివారం స్వాధీనం చేసుకున్నారు. కన్నాపురంలో గ్రంధి శ్రీనివాసరావు అనే వ్యాపారి ఇంటి వద్ద గల గోడౌన్లో 14 టన్నుల రేషన్ బియ్యం అక్రమ నిల్వలను గుర్తించినట్లు విజిలెన్స్ సీఐ పి.శివరామకృష్ణ చెప్పారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడుల్లో రూ.2.52 లక్షల విలువైన బియ్యాన్ని గుర్తించామన్నారు. సీఎస్‌డీటీ టి.శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈదురుగాలులకు కూలిన భారీ షెడ్డు



కూలిన భారీ షెడ్డు, ధ్వంసమైన రేకులు, స్తంభాలు, చిత్రంలో బాధితుడు ప్రసాద్

మునునూరు: సూరేపల్లిలో శుక్రవారం సాయంత్రం వీచిన భారీ ఈదురుగాలులలకు నిర్మాణంలో ఉన్న కోళ్లఫారం భారీ షెడ్డు కూలిపోయింది. వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముళ్లమూడి ప్రసాద్ 11వేల బ్రాయిలర్ కోడి పిల్లలను పెంచే సామర్థ్యంతో అప్పు చేసి 600 అడుగుల పొడవు, 24 అడుగుల వెడల్పుతో భారీ షెడ్డు నిర్మాణం చేపట్టాడు. ఇప్పటికే 90 శాతం నిర్మాణం కాగా, మిగిలిన పనులు పూర్తి చేసి, మరో వారంలో కోడిపిల్లలను తెచ్చి పెంపకం ప్రారంభించాలని భావించారు. అయితే శుక్రవారం సాయంత్రం వీచిన భారీ ఈదురుగాలులకు షెడ్డు నేలమట్టం కాగా, సిమెంట్ రేకులు, స్తంభాలు ధ్వంసమై సుమారు రూ.12 లక్షల ఆస్తినష్టం సంభవించినట్లు బాధితుడు ప్రసాద్ తెలిపాడు.

జబ్బు నయం కావడం లేదని..

కొయ్యలగూడెం: అనారోగ్య కారణాలతో మనస్తాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై జీజే విష్ణువర్ధన్ శనివారం చెప్పారు. మంగపతిదేవి పేట గ్రామానికి చెందిన పెండెం రమేష్ (23) బజాజ్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. గత నాలుగేళ్లుగా సోరియాసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. అనేక ఆస్పత్రుల చుట్టూ తిరిగినా జబ్బు తగ్గలేదు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై గ్రామంలో శనివారం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య యజ్ఞవల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ D.Ed., ప్రత్యేక విద్యా అడ్మిషన్స్ కోరకు సంప్రదించండి. ఫోన్ : 9948600642 [H-780867]

PARAMEDICAL

■ పారామెడికల్: Inter, MLT, MPHW (F), Diploma in Medical Lab Technician, Diploma in Medical Imagining, Diploma in Anesthesai, Diploma in Cardiology Tech, Diploma in Opthalmic Assistant అడ్మిషన్లు జరుగుచున్నవి. తమ్మినేని ఇనిస్టిట్యూట్, VJA. Dr. T. రామకృష్ణ. ✆ 98482 42880. [B-1165183]

Real Estate

PLOT FOR SALE

■ తాడేపల్లిగూడెం కొండయ్య చెరువు దగ్గరలో మున్సిపల్ హైస్కూల్ ప్రక్కన తూర్పు ఫేసింగ్ బిల్డింగ్ 360 చ॥గ॥ల స్థలం అమ్మబడును. ఫోన్ : 73375 74408 [V-1914]

■ భీమవరం టౌన్ రైల్వే గూడ్స్ షెడ్ రోడ్ నందు 2700 చ॥గ॥ కమర్షియల్ స్థలం అతి తక్కువ ధరకు అమ్మబడును. ఫోన్ : 73969 98125 [V-6155]

FLAT FOR SALE

■ భీమవరం 2 టౌన్ సుబ్బరాయుడు గుడి వెనుక ఈస్ట్/ వెస్ట్ ఫేసింగ్‌తో గృహ ప్రవేశమునకు సిద్ధముగా 2BHK ప్రీమియం ఫ్లాట్స్ అన్ని సౌకర్యములతో అమ్మకానికి కలదు. సంప్ర: 7989318133. [C-785786]

■ ఏలూరు శాంతినగర్ మెయిన్‌రోడ్ ఫిరంగులదిబ్బ హనుమాన్ గుడి వద్ద, 3BHK, 4th Floor 3 years old, తూర్పు ఫేసింగ్ గల 1600 Sft Flat అమ్మకమునకు కలదు. ఫోన్ : 82476 32961 [V-1908]

■ ఏలూరు కొత్తపేట నబ్బవరపువారి వీధిలో శ్రీ హరిహర నిలయం న్యూ అపార్ట్‌మెంట్స్‌లో రెడీ టూ ఆక్యుపై ఈస్ట్ & వెస్ట్ ఫేస్ 3 BHK Flats 1438 Sft 42 Lakh అమ్మబడును. ఫోన్ : 94901 72062 [V-1916]

LAND FOR SALE

■ తాడేపల్లిగూడెం దగ్గర పెదతాడేపల్లి, రామన్నగూడెం లో తూర్పు ఫేసింగ్ 320 చ॥గ॥ 400 చ॥గ॥ స్థలములు అమ్మబడును.సంప్ర: 79939 16039, 79895 93135 [P-1214788]

TO - LET

■ భీమడోలు జంక్షన్ లో క్రొత్తగా నిర్మించిన పడమట ఫేసింగ్ కల్గి 750sft 1st ఫ్లోర్ కమర్షియల్ షాప్ అద్దెకు కలదు. సంప్ర: 9912748899 [P-1214595]

బిల్డింగ్ అమ్మకం

■ చొదిమెళ్ళ సచివాలయం దగ్గర DTCP లేఔట్‌లో 153 చ॥గ॥లో న్యూ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్ర: 9949484286, 8341846656. [C-785785]

SITE FOR SALE

■ పశ్చిమ గోదావరి జిల్లా, నర్సాపురం పట్టణంలో రాయపేట నందు సుమారు 900 చ॥గ॥ల పాత ఇంటితో ఉన్న 60 అడుగుల సిమెంట్ రోడ్, నార్త్ వెస్ట్ కార్నర్ స్థలం అపార్ట్‌మెంట్స్‌కు, నర్సింగ్‌హోమ్, కమర్షియల్ కాంప్లెక్స్‌కు అనువైనది అమ్మకం. ✆ : 81215 94956 [R-1154791]

BUILDING CONSTRUCTION

■ మీ భవనాలను మేం నిర్మిస్తాం. పూర్తి నాణ్యతతో, ఆధునిక వసతులతో, మీ బడ్జెట్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో నిర్మించి ఇస్తాం. హర్ష ఇంజనీర్స్ & బిల్డర్స్. ఫోన్: 98481 26426, 83281 00912 [V- 1932]

LEASE / SALE

■ పౌడర్ కోటింగ్ ఫర్నివర్ ఇండస్ట్రీ (మంచి రన్నింగ్ కండీషన్‌లో వున్న) లీజుకు గాని అమ్మకమునకు గాని కలదు. సెల్ : 9885564599 [G-209]

Services

■ బంగారము బ్యాంకులలో, ప్రైవేట్, ఫైనాన్స్‌లలో తనఖాలలో ఉన్నవి మాత్రమే విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువు తోటి తనఖా ఇవ్వబడును. ✆ : 73966 71666 S [R-5917]

LOANS & FINANCE

■ Vehicle Loans (old & New) we provide all Types of Vehicle loans at your door Steps (JCB, PC200 Cars, Bikes, Tractors) Cell No: 93470 84529 [R-5916]

WANTED DEALERS

■ ప్రముఖ ఇంజన్ ఆయిల్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ / డీలర్స్ కావలెను. సంప్రదించండి. ✆ : 96633 63813 & 94936 18283 [R-17]

BUSINESS OFFER

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్:9310515624, 8800496710. [DA-37247]

Wanted

FACULTY TEACHERS

■ English Teachers' Training to Get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu. Inst. Contact : 9248481331 [HA-14667]

■ Lady Teachers to Teach Primary classes all subjects Q.D.Ed, B.Ed, PG Degree Variant primary School R.R.Pet Eluru. Ph:94902 93441, 99085 43399 [P-1233571]

■ ఏలూరు తంగెళ్లమూడి హిమజ ఆసుపత్రి లో పనిచేయుటకు అనుభవం గల GNM నర్సులు, మరియు ఆయాలు కావలెను.(GNM నందు అనుభవం కలిగిన దూరప్రాంతాల వారికి వసతి సౌకర్యం కలదు.) సంప్ర: 9505588897 [P-1214579]

■ మెడికల్ షాపు నందు పనిచేయుటకు స్త్రీలు/ పురుషులు కావలెను. వయస్సు-18 నుండి 35 సంవత్సరాలు టైమింగ్స్: ఉదయం 9 నుండి మధ్యాహ్నం 2 వరకు జీతం: 6000/- సంప్ర: 99480 13047 [P-1167013]

■ తాడేపల్లిగూడెం, ఏలూరు, భీమవరం, సెక్యూరిటీ గార్డులు, జీతం: 12 వెలు, ఫీల్డు ఆఫీసర్ జీతం:25 వెలు, సూపర్ వైజర్, జీతం: 20 వెలు, అర్హత: 7ఇండిగ్రీ ఫ్రీ/పు ఇంటర్వ్యూ 11,12,13, సంప్ర: 88970 49482 [P-1167106]

■ ఏలూరు శ్రీ చైతన్య కిడ్స్ స్కూల్స్ హోమ్ నందు పనిచేయుటకు టీచర్స్, కేర్‌టేకర్స్, ఆయాలు కావలెను. టీచర్ డిగ్రీ పోస్ట్‌గ్రాడ్యుయేట్, కేర్ టేకర్స్ భార్య భర్తలు హోమ్ నందు ఉండవలెను. ఆయా హోమ్ నందు ఉండుటకు జీతం అనుభవమును బట్టి సంప్ర: 88785 20888 [P-1167014]

■ AP, TS న్యూస్ చానల్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్లు, విలేకర్లు, లేడీ టెలికాలర్స్ కావలెను. అనుభవం బట్టి మంచి జీతం. సంప్ర॥ 9966223396 [G-788969]

■ చెన్నై అసురన్ సోపు, డిటర్జెంట్ పౌడర్ అన్ని రకాల లిక్విడ్లను ఏ.పి.& తెలంగాణ వ్యాప్తంగా విక్రయించడానికి ఏరియాల వారిగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. 73965 77077. [T-149]

■ కొత్తగా ప్రారంభించిన మా కంపెనీలో పని చేయుటకు M/F కావలెను. Qlf: 10th, ఇంటర్ పాస్/ఫెయిల్. Income: 13-18k. Age: 18-40. రూం+ఫుడ్ ఫ్రీ. 63047 87951, 93812 74704. [NA-22181]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా రోజుకు 50 మెసేజ్‌లు పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. మీ అడ్రస్ వాట్సాప్ చేయండి. వివరాలకు కాల్ చేయండి. 95736 33520, 90596 33520. [M-1221314]

■ ప్రముఖ TV Channel నందు జిల్లాల వారీగా పనిచేయుటకు Reporters, Marketing Executives, Editiors, Anchors & Writers కావలెను. ఫోన్ : 80744 03993, 0883-3586270 [V- 794668]

■ VIP's ఇంట్లో పేషెంట్ని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, RMP Dr, Q:5th- డిగ్రీ. 10-30 వేలు జీతం, భో+రూం ఫ్రీ, Hyd, Ph: 7995365999 [HA-261]

■ షిర్డిసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, ఆయాలు, భార్యా-భర్తలు, డ్రైవర్స్,సాయి మందిరములో పూజారి కావలెను. ఫోన్ : 9391036931, 9246585901. [HA-11235]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788703]

■ డాక్టర్ గైనకాలజీ DGO/MS/MD, అర్హత కలిగిన లేడీ డాక్టర్ నిజామాబాద్ కేంద్ర ఆసుపత్రిలో పనిచేయుటకు కావలెను. సంప్ర: డా॥ మోహన్ ఫోన్ : 9676406544. [HA-11210]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:16K-18K. ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్ : 9640258899 [HA-250]

■ హైదరాబాద్‌లో ఇంటి పని, వంట పని మరియు పిల్లలను చూసుకొనుటకు, పేషెంట్ కేర్‌కు 45 సం.లోపు ఆడ వారు కావలెను. జీతం: 15-25,000/- రూం+ భోజన వసతి కలదు. ✆ 73864 44217, 96661 28467 [B-786360]

■ ప్రముఖ కంపెనీలో ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ ప్రాజెక్ట్ మార్కెటింగ్ చేయుటకు లీడర్స్ కావలెను. మంచి కమీషన్, కార్ ఫండ్, హౌస్ ఫండ్, హోదా, ఇన్సెంటివ్స్, అలవెన్స్‌లు ఇవ్వబడును. మా ప్రాజెక్ట్ ప్రకాశం, నెల్లూరు జిల్లాల దగ్గరలో 8367587799 [G-104]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.